



# ఒక నిజం

— ఎన్. శైలజ

**వా**తావరణం మరీ దిగులుగా ఉంది. బయట ముసురు, బతుకులాగానే ఉంది. గ్లూమీగా అలికేసిన ఆకాశం. కిటికీ షేడ్ వెంట చుక్కచుక్కగా పడుతున్న వాన నీరు. తలమీద తాతలనాటి పాత ఫాన్ శబ్దం. మొత్తానికి అన్నీ కలిసి బతకడానికి సరిపడినంత దుర్భరంగా ఉన్నాయి.

డాక్టర్ కళ్యాణి ఎప్పట్నుంచి కూర్చుని ఉందో తెలియదు అక్కడ.

అది డాక్టర్స్ రెస్ట్ రూమ్. ప్రభుత్వ ఆసుపత్రి ఎలా ఉండాలో అచ్చం అలానే ఉంది ఆ ఆసుపత్రి ... ఆ రూమూ ... ఎక్కడా ఏమీ పొల్లుపోకుండా!

సాదా సీదాగా, రోజు వెనుక రోజులా తోసుకుపోతున్న జీవితంలో ఏదో కలుక్కుమన్న భావం, బాధ.

ఆమె ఆ రోజు ఆలోచనలతో పరధ్యానంగా ఉంది. ఏవో ప్రశ్నలు ఎదురుగా నిలిచి ప్రశ్నిస్తున్నాయి. సమాధానాలు వెనక్కి వెనక్కి నక్కుతున్నాయి.

ఇల్లు, ఉద్యోగం, బాధ్యతలు, రూల్స్, మనుషుల్ని యంత్రాలుగా చేసేసి మనల్ని మనమే మరిచిపోయేలా చేస్తాయేమో అనిపిస్తోంది.

ఆమె ఆలోచనకు కారణం జనరల్ వార్డ్‌లో మూలన మంచం మీద కూర్చుని మూలుగుతున్న అమ్మాయి. ఇరవై ఏళ్లుంటాయేమో ...! ఈ రాత్రికే కనేలా ఉంది. పాలిపోయిన మొహం, చింపిరి జుట్టు ముడి, మాసిపోయిన పాత చీర, బానంత కడుపు. ఆమెను చూస్తే ఇంత అపసవ్యంగా ఉందేమా అనిపిస్తుంది.

అంత తెలివిగానూ లేక, తెలివి లేకనూ లేక ఒక మాదిరిగా అనిపిస్తోంది. ఏదో కాస్త మానసిక ఎదుగుదల తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆమె ఆ రోజు సాయంత్రం హాస్పటల్‌కి వచ్చింది. వెంట ఎవరూ లేరు. కదల్లేని పరిస్థితిలో ఉంది. కాన్పు మామూలు కావచ్చు, కష్టం కానూవచ్చు అన్నట్లుంది. వెంట ఎవరూ లేరని

ఇంకా స్వేపట్లో తన డ్యూటీ అయిపోతుంది. తను వెళ్లిపోవాలి. నిజమే, కాస్సేపు కళ్లు మూసుకుంటే, ఆ అమ్మాయి అక్కడ లేదనుకుంటే, ఇంటికి వెళ్లిపోవచ్చు. తన ఇంట్లో తన గూటి వెచ్చదనంలో భర్త, పిల్లలతో హాయిగా ఉండిపోవచ్చు.

చేర్చుకోమన్నారు ఆసుపత్రిలో. ఆమె ఏడుస్తోంది నా కెవరూ లేరు అని.

ఎవరో ఒకరు వెంట ఉండాలి ... ఆసుపత్రిలో చేరాలంటే! మరి అనాథలకి ఏ జబ్బన్నా వస్తే?... అలా ఎప్పుడూ జరగలేదంటారు డ్యూటీ డాక్టరుగారు.

నిజమే, మనం చేర్చుకోమంటే, వచ్చిన వాళ్లని పొమ్మంటే ఎవరు వస్తారు? అనాథలకు ప్రభుత్వ ఆసుపత్రిలో చావడానికి కూడా హక్కు లేదు. బోల్డు మునిసిపల్ రోడ్లు, పేవ్‌మెంట్స్, మురికి కాలువలు ఎవరికోసం ఉన్నాయి? అవన్నీ వాళ్లకే కదా వదిలేసింది!



ఇప్పుడా అమ్మాయికి అడ్మిషన్ చూపించాలి ఎలా అన్నది ఒక ప్రశ్న.

గంట నుంచి ఆ మూల మంచానికి ఆనుకుని కూర్చుని ఏడుస్తోంది.

ఆ మొహం గుర్తు చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది చాలా సేపటినుంచి.

వాన పెరుగుతోంది. దూరంగా పిడుగు పడిన చప్పుడు... మెరుపు మెరిసింది.

గుమ్మంలోంచి ఓ చివరగా కనిపిస్తోంది ఆ అమ్మాయి. ఆ అమ్మాయి తడి మొహం మీద వెలుగు పడి జారింది.

కళ్యాణికి గుర్తుకొచ్చింది ఆమె!

ఒక్కసారిగా కడుపులో దేవినట్లయింది.

అవును... ఆమె గుర్తుకొచ్చింది.

గుండె పట్టినట్లయింది.

ఆ అమ్మాయే...! పోయిన ఏడాది దగ్గర దగ్గరగా ఈ రోజుల్లోనే ఫామిలీ ప్లానింగ్ స్పెషల్ డ్రైవ్ జరుగుతోంది. టార్గెట్స్ మీట్ కావాలి. అంతా హడావుడి... ఎంత చెప్పినా వినరు! మగవాళ్లని పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేసుకోమంటే ససేమిరా అంటారు. పని చెయ్యడానికి కష్టం అని తప్పించుకుంటారు.

ఆడవాళ్లకు సగం భయం, సగం ఇంట్లో తోడు లేరని తప్పించుకుంటారు. మళ్లీ ఏ మూణ్ణెల్లకో కడుపుతో వచ్చి అబార్షన్ అంటారు. అది వాళ్ల ఆరోగ్యాన్ని ఎంత దెబ్బతీస్తుందో ఎంత చెప్పినా అర్థం కాదు. ఆపరేషన్ చేయించుకోకుండా చెంబిస్తారా, చీరిస్తారా, బిందిస్తారా అని ప్రశ్నలు. మూర్ఖత్వానికి పరాకాష్ఠ. ఇలా జనాన్ని ఒప్పించలేక తిప్పలు పడుతున్న సమయంలో వచ్చింది ఆ అమ్మాయి.

ఆ రోజూ తనే ఉంది.

"నాకు పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ కావాలండీ!" అంది.

మామూలుగా అయితే అంతమంది జనం మీద ఆమె గుర్తుండకపోయేదే!

"మీ ఆయన్ని తీసుకుని, రా!" అంది కళ్యాణి.

ఆ రోజు ఆమె వెళ్లిపోయింది. ఆ రోజు డ్యూటీ అయి బయటికి వచ్చింది కళ్యాణి. ఇంటికి బయల్దేరుతూ రిక్షా ఎక్కబోతుంటే ఆ అమ్మాయి కనిపించింది. తెలివి తక్కువ మొహం, చింపిరి జుట్టు, మాసిన చీర.

"అమ్మా!" అంది.

ఆగి చూసింది కళ్యాణి.

దగ్గరకొచ్చి నెమ్మదిగా "నాకు పెళ్లి కాలేదు, నాకు ఏవరూ లేరు!" అంది.

"మరి ... మరి నీకు ఆపరేషను ఎందుకు?" అంది కళ్యాణి.

ఆమె చూసిన చూపు ఇంకా గుర్తుంది కళ్యాణికి. పొద్దున్నే వస్తానని చెప్పి వెళ్లిపోయింది ఆ అమ్మాయి. ఆమెకు పేరుందా? ఏమన్నా చెప్పిందా? గుర్తు లేదు.

మరుసటి రోజు ఓ.పి. అంతా అయ్యే సమయానికి దూరంగా నిల్చుని చూస్తూ కనిపించింది ఆ పిల్ల. అందరూ వెళ్లిపోయాక వచ్చింది ఆమె దగ్గరకి.


"ఆఁ, నువ్వా! ఏమిటి చెప్పు!" అంది కళ్యాణి.

ఆమె మొహంలో భావాన్ని మాటల్లో కుదించడానికి, అక్షరాలు కనిపెట్టినవాడికి కూడా వీలు కాదు.

"నాకు తెలిసినప్పట్నుంచి మేము విజయవాడలో ఉండేవాళ్లం. మా నాన్న మా అమ్మను, ముగ్గురు పిల్లల్ని వదిలి ఎప్పుడో వెళ్లిపోయాడట. మా అమ్మే ఏవో తిప్పలు పడి మమ్మల్ని సాకేది. ఓ రోజు ఆమె ఇంటికి రాలేదు. ఏమైందో నాకు తెలియదు. రైలులో పల్లీలు అమ్మేదట. కదులుతున్న రైలు దిగబోతూ జారిపడి చచ్చిపోయిందట. అదీ మాకు తెలియదు. ఎవరో చెప్పారు. మేము శవాన్ని కూడా చూడలేదు. మమ్మల్ని చూసేవారు ఎవరూ లేరు. మా అక్కలు, నేను రైలు ఎక్కి ఒక్కొక్కళ్లం ఒక్కో ఊళ్లో దిగిపోయాం. అప్పట్నుంచి బస్‌స్టాండ్‌లో అడుక్కుంటున్నాను!" అంది.

రెప్ప ఎత్తగానే కన్ను చూసినంత సాదా సీదాగా చెప్పుకుపోతోంది. "మరి పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ ఎందుకు?" అంది కళ్యాణి.

మన జీవన పరిధికి అందని సత్యాలు నిజంగా పక్కనే ఎన్నో ఉంటాయి. వాటిని కళ్లు తెరిచి చూడాలనుకోము. చూసినా, భరించలేనంత భయంకరంగా ఉంటాయని తెలిసి, చూడకుండా



## తన బుద్ధి చూపించాడు!

ఎవరంటారూ? ఇంకెవరో కాదు, షారూఖ్‌ఖానే! ఇటీవల టీవీలో దాదాపు అన్ని ఛానెల్స్‌లోనూ పెప్సీతాలూకు ఓ అడ్వర్టయిజ్‌మెంటును అందరూ చూసుంటారు. అందులో-పిల్లలు ఆడుకుంటుంటారు. షారూఖ్‌ఖాన్ ఓ అమ్మాయిని ముద్దెట్టుకోవడానికి ప్రయత్నాలు చేస్తుంటాడు. ఇంతలో హృతిక్‌రోషన్ లాంటి అబ్బాయి వస్తే జనమంతా అటు తిరుగుతారు, ఆ అమ్మాయి కూడా అతన్నే ముద్దాడాలని అనుకుంటుంది. వెనుకనుంచి హృతిక్‌లాగే కనబడిన ఆ యువకుడు ముందుకు తిరిగేసరికి ఘోరంగా వుంటాడు. అమ్మాయి బేజారైపోతుంది. చివరికి షారూఖ్‌నే పిలిచి మరీ ముద్దాడుతుంది. ఇది చూసిన హృతిక్ అభిమానులే కాక, మొత్తం పరిశ్రమే షారూఖ్‌ను ఛీత్కరించారు. దీన్ని గురించి హృతిక్‌ను "మీ ఇమేజ్‌ను పాడుచేయడానికి షారూఖ్ ప్రయత్నించారు కదా?" అని అడిగితే హృతిక్ ఏమన్నాడో తెలుసా? "ఇంత చెత్త విషయాలను గురించి ఆలోచించడానికి నాకు తీరిక లేదు. పైగా నాకు షారూఖ్ మంచిమిత్రుడు. కనుక అతన్ని గురించి నేను చెడ్డగా ఆలోచించలేను. నేనా ప్రకటన చూశాను. నా ఇమేజ్ మీద దుష్ప్రభావం దీనివల్ల ఏమీ పడదు!" అని! షారూఖ్, వింటున్నావా?

ఎన్.



తప్పించుకుంటామేమో...!

"రాత్రిపూట బస్‌స్టాండ్‌లో పడుకుంటే రిక్షావాళ్లు, కూలీలూ ఎవరు బడితే వాళ్లు రాత్రిపూట తీసుకుపోతున్నారు!" అంది ఆ అమ్మాయి.

ఆమె కళ్లల్లోకి చూసి తల తిప్పేసుకుంది డాక్టర్ కళ్యాణి.

"ఆపరేషన్ చేయాలంటే ఎవరైనా నీకు తోడుండాలి. ఎవరైనా ఉన్నారా?" అంది.

'లేరు' అని తల అడ్డంగా తిప్పింది ఆ అమ్మాయి. తనకంటూ వేరే తోడు లేనిది, తోడుగా ఓ మనిషి కూడానా!

"అలా అయితే కష్టం!" అంది కళ్యాణి.

ప్రపంచంలోని అసహాయత్వం, నిరాశ అన్నీ కలిపినా ఆ కళ్లల్లోని భావాన్ని తాకలేవేమో! అలా దూరంగా వెళ్లి నిల్చుంది. ఆ రోజు సాయంత్రం వరకూ అలానే అక్కడే తచ్చాడింది. ఆమె ఉనికి గుర్తించకుండా ఉండటానికి ఎంతో ప్రయత్నం చేసింది కళ్యాణి.

ఆ పని ఒత్తిడిలో ఆపరేషన్ల హడావుడిలో ఎప్పుడు మర్చిపోయిందో ... మళ్లీ ఈ వేళ, ఇక్కడ పిడుగుపాటులా ... చెంపదెబ్బలా ... ఉలిక్కిపడేలా!

మళ్లీ ఆ అమ్మాయి అదే ఏడుపు, అదే మొహం, అదే ప్రశ్నలతో ... అదే అనాథగా, తోడు ఎవరూ లేకుండా నిండు నెలల్తో ....

ఆమె ఎత్తుగా ఉన్న కడుపు ప్రాణంతో డా. కళ్యాణిని పలకరిస్తున్నట్లుంది. నన్నేం చేయమంటావు? అని అడిగినట్లుంది. నిలదీస్తున్నట్లుంది.

మళ్లీ అదే ప్రశ్న "ఎవరూ లేరా తోడు?"

ఆమె ఏడుస్తూ, తల అడ్డం తిప్పుతూ.

ఇంకాస్సేపట్లో తన డ్యూటీ అయిపోతుంది. తను వెళ్లిపోవాలి. నిజమే, కాస్సేపు కళ్లు మూసుకుంటే ఆ అమ్మాయి అక్కడ లేదనుకుంటే ఇంటికి వెళ్లిపోవచ్చు. తన ఇంట్లో తన గూటి వెచ్చదనంలో భర్త, పిల్లలతో హాయిగా ఉండిపోవచ్చు.

కిటికీలోంచి బయటకు చూస్తోంది. వాడుక రిక్షా అతను రెయిన్ కోటు వేసుకుని నెమ్మదిగా హాస్పటల్ గేటులోంచి రిక్షాతో వస్తున్నాడు.

కళ్యాణికి 'టు ఆర్ నాట్ టు బి' అర్థం కాని పరిస్థితి.

ఉద్యోగానికి, మానవత్వానికి మధ్య ఊగిసలాట.

మధ్యలో నొప్పితో కాబోలు ఆ అమ్మాయి మూలుగుతోంది.

ఇంకాసేపట్లో తను వెళ్లిపోతుంది. తర్వాత డ్యూటీ డాక్టర్ వచ్చి ఎవరూ తోడు లేరని ఆమెను బయటకు పొమ్మనవచ్చు, లేదా ఎవరినైనా వెంట తెచ్చుకోమనవచ్చు. పోయినసారి తను అలా తెచ్చుకోమంటే ఎవరూ దిక్కు లేని ఆమె ఇవాళ ఈ స్థితిలోకి వచ్చింది.

ఆమె ఈసారి బయటకు వెళ్లి ప్రాణాలతో నిలుస్తుందా? ఏమో... తెలియదు.

నిర్ణయానికి ఎవరో ఒకరు ఎప్పుడో ఒకప్పుడు అయినా రావాలిగా...!

కళ్యాణి ఫోన్ తీసింది. ఆమె మొహంలో ఒక నిశ్చలత్వం ప్రతిఫలిస్తోంది. తన తర్వాత డ్యూటీకి రావాల్సిన డాక్టర్ రాధికకు ఫోన్ చేసింది.

"హలో!" అంది అవతలి గొంతు.

"హలో! నేను, కళ్యాణిని మాట్లాడుతున్నా!" అంది. "నాకు రేపు అర్జంట్ వర్క్ పడింది. ఈ రాత్రి నేను డ్యూటీ కంటిన్యూ చేయనా?" అంది.

"ఓకే, బై ఆల్ మీన్స్!" అంది రాధిక.

ఫోన్ పెట్టేసి కళ్లు మూసుకుంది కళ్యాణి.

దూరంగా చీకట్లో వాన వెలిసిన ఆకాశంలో నక్షత్రాలు మెరుస్తున్నాయి.

రిక్షా తాతను పిలిచింది.

"చిన్న సహాయం చెయ్యాలి. ఆ అమ్మాయికి ఆపరేషను చెయ్యాలి, సంతకం పెట్టు! నేను హామీగా ఉంటాను!" అంది.

"అయ్యో... అమ్మా! మీరు చెప్తే నాకు భయమేంటి?" అని బొటన వేలు చాచాడు రిక్షా తాత.

కాగితాలు పూర్తయ్యాయి.

ఆ అమ్మాయికి కానుపు కష్టం కావచ్చు. ఆమెకు ఎలాగూ సిజేరియన్ ఆపరేషను అయ్యేలా ఉంది. అవసరం ఉందో, లేదో మెడికల్ ఎథిక్సో కాదో ... మానవత్వం మాత్రం అవునని తెలుసు.

బిడ్డ కానుపుకోసం పెద్దాపరేషను చేస్తూ దాంతోపాటు పిల్లలు పుట్టకుండా ఆపుడుచేయని ■